విద్యార్థుల చేతిలోనే దేశ భవిష్యత్

- విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట
- వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ జ్యోతి
- పదిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం అందజేత

ప్రోత్సాహకం అందజేస్తున్న గండ్ర జ్యోతి తదితరులు

రేగొండ, అక్టోబర్ 3 : విద్యార్థుల చేతిలోనే దేశ భవిష్యత్ ఉందని వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. గోరికొత్తపల్లి మండలం చెన్నాపురం గ్రామానికి చెందిన సాయిని ముత్యంరావు తన తల్లిదండ్రులు సాయిని లక్ష్మి-సమ్మయ్య జ్ఞాపకార్థం పదో తరగతిలో ప్రతిభ చూపిన తొమ్మిది ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు 25 మందికి రూ. 5 వేల చొప్పున నగదు ప్రోత్సాహకాన్ని మంగళవారం అందజేయడంతో పాటు వారి తల్లిదండ్రులను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గండ్ర జ్యోతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించడంలో భాగంగా రూ. 1.25 లక్షలు అందజేసిన సాయిని ముత్యంరావు-విజయ (జడ్పీటీసీ) దంపతులు అభినందనీయులన్నారు. ప్రతి విద్యార్థి చదువులో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశానికి సేవ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నదని, ప్రతి ఒక్కరు సర్కారు పాఠశాలలు, కళాశాలల్లోనే చదువుకోవాలని సూచించారు. అలాగే విద్యార్థుల కోసం పాఠశాలల్లో సకల సదుపాయాలు కల్పించంతో పాటు అల్పాహారం, మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం విద్య, వైద్యం, విద్యుత్, వ్యవసాయం, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నదని తెలిపారు. పిల్లల బంగారు భవిష్యత్‌కు బాటలు వేసే ప్రభుత్వాన్ని తల్లిదండ్రులు ఆశీర్వదించాలని గండ్ర జ్యోతి కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్‌రావు, సర్పంచ్ రజిత, ఎంపీటీసీ ఎంఏ హమీద్, ఎంఈవో ప్రభాకర్, హెచ్ఎం మాధవీలత, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మటిక సంతోష్, నాయకులు మోడెం ఉమేశ్ గౌడ్, పున్నం రవి, మైస భిక్షపతి, కొలెపాక భిక్షపతి, నారాయణరెడ్డి, కేసీ రెడ్డి ప్రతాప్‌రెడ్డి, అంబాల చందు, సంధ్య, కానుగంటి శ్రీనివాస్, పాతపెల్లి సంతోష్, సాయిని రవీందర్, రఘుసాల తిరుపతిరావు, విష్ణు, గంజి రజినీకాంత్, అమ్ముల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్షరాభ్యాసం చేయిస్తున్న సీడీపీవో

గంగారంలో పోషణ మాసం

కాటారం, అక్టోబర్ 3 : మండలంలోని గంగారంలో మంగళవారం పోషణ మాసం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ దేవేందర్ రెడ్డి, సీడీపీవో రాధిక ముఖ్యతిథిగా హాజరై పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం, పిల్లలకు అన్నప్రాసన, గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. అలాగే చిన్నపిల్లలకు చేతుల శుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ వీణ, ఏఎన్ఎం మనోరమ, పాఠశాల హెచ్ఎంతోపాటు బాలింతలు, గర్భిణులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

అంబట్‌పల్లి పీహెచ్‌సీలో ఆరోగ్య మేళా

మహదేవపూర్, అక్టోబర్ 3 : మండలంలోని అంబట్‌పల్లి పీహెచ్‌సీలో మంగళవారం ఆరోగ్య మేళా నిర్వహించారు. గర్భిణులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ విలాస్ రావు, డాక్టర్‌లు ప్రమోద్, విజయ్ కుమార్, జగదీశ్ కన్నా, హెల్త్ సూపర్ వైజర్ మాషూక్ అలీ, హెచ్ఏ సత్యనారాయణ, ఏఎన్ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

శంకరాజుపల్లిలో చోరీ

ఏటూరునాగారం, అక్టోబర్ 3 : మండలంలోని శంకరాజుపల్లిలో బుధవారం సాయంత్రం ఆత్కూరి రాంబాబు ఇంట్లో ఇద్దరు వ్యక్తులు చొరబడి రూ. 7,800 నగదు, 25 తులాల వెండి దోచుకెళ్లారు. బాధితుడు రాంబాబు తెలిపిన ప్రకారం ఆయన భార్య రమాదేవి, తల్లి లాలమ్మ కూలి పనికి, కుమారుడు రిషి బడికి వెళ్లారు. రాంబాబు తన సొంత పనిపై ఏటూరునాగారం రాగా సాయంత్రం వేళ ఎవరూ లేరని గుర్తించిన దొంగలు మాస్క్‌లు ధరించి ఇంట్లోకి వెళ్లి బీరువాలో ఉన్న నగదు, వెండి అపహరించారు. ఈ క్రమంలో రాంబాబు కుమారుడు ఇంటికి వస్తూ వారిని గమనించి అక్కడే ఉన్న రాయి విసరడంతో వారు కత్తులు చూపించి పారిపోయారు. ఈ మేరకు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్నట్లు రాంబాబు తెలిపారు.

దొంగలు తెరిచిన బీరువా

క్రీడా పోటీల్లో గురుకుల విద్యార్థినుల ప్రతిభ

చిట్యాల, అక్టోబర్ 3 : భూపాలపల్లిలో అండర్ 14, 17 విభాగంలో ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ ఎస్‌జీఎఫ్ఐ పోటీల్లో మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల విద్యార్థినులు ప్రతిభ కనబరిచారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ అండర్ 17 విభాగంలో సింధు, ఇందు, కల్యాణి, కృప, సంజనశ్రీ, అండర్ 14లో ప్రశాంతి, తులసి, ఇందు, శివాని, ప్రవళిక, కృష్ణవేణి బంగారు, వెండి పతకాలను గెలుపొంది, ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ భిక్షపతి, వైస్ ప్రిన్సిపాల్ సత్యం తదితరులు విద్యార్థినులను అభినందించారు.

విద్యార్థినులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ భిక్షపతి తదితరులు

రేగులగూడెంలో
ఉచిత వైద్య శిబిరం

కాటారం, అక్టోబర్ 3 : మండలంలోని రేగులగూడెం గ్రామంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యురాలు వందన వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. గర్భిణులను పరీక్షించి ప్రసవం కోసం ప్రభుత్వ ఆస్పత్రి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలు కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని వందన సూచించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం రజిని తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో కొర్కిశాల
మాజీ సర్పంచ్ మృతి

మొగుళ్లపల్లి, అక్టోబర్ 3 : మండలంలోని కొర్కిశాల మాజీ సర్పంచ్ అప్పం మల్లక్క (60) సోమవారం రాత్రి మృతి చెందారు. మల్లక్క 2008-2013 వరకు సర్పంచ్‌గా కొనసాగారు. కొద్ది రోజుల నుంచి ఆమె అనారోగ్యంతో చికిత్స పొందుతున్నది. నాలుగు రోజుల క్రితం తీవ్ర అస్వస్థతకు గురి కాగా కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. జడ్పీటీసీ జోరుక సదయ్య, సొసైటీ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఆమె మృతదేహం వద్ద నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

పోలీసులకు చేరిన బోగస్ ఫైళ్లు

వరంగల్, అక్టోబర్ 3 : కమిషనర్ సంతకం ఫోర్జరీతో బోగస్ ఫైళ్లు సృష్టించి రూ.2.31 కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్న గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ అసిస్టెంట్ బండా అన్వేష్ ఉదంతం మలుపులు తిరుగుతోంది. సుమారు 21బోగస్ ఫైళ్లను సృష్టించి అప్పటి కమిషనర్ పమేలా సత్పతి సంతకాన్ని ఫోర్జరీ చేసి రూ. 2 కోట్లకుపైగా దండుకున్న అన్వేష్‌ను విచారణ నిమిత్తం కస్టడీకి అప్పగించాలని మంగళవారం కోర్టులో మట్టెవాడ పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. దీంతోపాటు చెక్కులు జారీచేసిన ఫైళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మొన్నటి వరకు ఫైళ్లు కనిపించడం లేదని బుకాయించిన బల్దియా అధికారుల నుంచి పోలీసులు బోగస్ ఫైళ్లను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. రెండు రోజుల సెలవుల తర్వాత అకౌంట్ సెక్షన్ నుంచి పోలీసులు కొన్ని డాక్యుమెంట్లను తీసుకున్నట్లు తెలుస్తోంది.

కోర్టులో కస్టడీ పిటిషన్

ఫోర్జరీ, బోగస్ ఫైళ్ల కుంభకోణం కేసులో సూత్రధారి బండా అన్వేష్‌ను కస్టడికి అప్పగించాలని మట్టెవాడ పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రెండు, మూడు రోజుల్లో న్యాయమూర్తి నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి. ఇప్పటికే పోలీసులు కేసుకు సంబంధించిన ప్రాథమిక సమాచారం సేకరించారు.

మిషన్ భగీరథ సూపర్ వైజర్‌తో మాట్లాడుతున్న వెంకటరాణి

ప్రతి ఇంటికీ మిషన్ భగీరథ నీరందించాలి

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 3 : ప్రతి ఇంటికీ మిషన్ భగీరథ నీరందించాలని భూపాలపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు ఫకీర్ గడ్డ, జంగేడు ప్రాంతాల్లో మంగళవారం ఆమె పర్యటించారు. కాలనీల్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రోడ్లపై ఉన్న పైప్ లైన్ గేట్ వాల్వ్‌లకు పైకప్పులు అమర్చాలని, లేదంటే చర్యలు తీసుకుంటామని మిషన్ భగీరథ సూపర్ వైజర్‌ను వెంకటరాణి హెచ్చరించారు. సైడ్ డ్రైనేజీ, రోడ్లపై ఉన్న చెత్తా చెదారం, మట్టిని వెంటనే తొలగించాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలతో ముచ్చటించారు. ఆమె వెంట స్థానిక కౌన్సిలర్ ఆకుదారి మమత రాయమల్లు, యూత్ నాయకులు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శుంకుస్థాపన

రేగొండ, అక్టోబర్ 3 : మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి బుధవారం శుంకుస్థాపన చేయనున్నట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అంకం రాజేందర్ తెలిపారు. మండల కేంద్రంతో పాటు 20 గ్రామాల్లో సీసీ రోడ్లు, బ్రిడ్జిలు, డ్రైనేజీలు తదితర పనులను ప్రారంభించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

గొడుగులు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

చిరు వ్యాపారులకు గొడుగులు పంపిణీ

కాళేశ్వరం, అక్టోబర్ 3 : మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో చిరు వ్యాపారులకు మంగళవారం పెద్దపల్లి జడ్పీ చైర్మన్, మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు నాయకులు గొడుగులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మమత, సర్పంచ్ వసంత, రమేశ్, రాంరెడ్డి, ఓగేశ్, మోహన్ రెడ్డి, సురేశ్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు భరోసా ఐఐటీ జామ్

వరంగల్, అక్టోబర్ 3 : విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు ఐఐటీ జామ్ ఎంతో దోహదపడుతుందని ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ అచార్య బన్న ఐలయ్య తెలిపారు. డిగ్రీ ద్వారా ఐఐటీ చదవాలనుకునే వారికి ఐఐటీ జామ్ దోహదడుతుందని పేర్కొన్నారు. అక్టోబర్ 13తో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగుస్తున్నదన్నారు. ఈ మేరకు గురువారం ఆర్ట్స్ కళాశాలలో ఐఐటీ జామ్ పరీక్షపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు.

PUBLIC NOTICE

Under the intructions of my client M/s. Shriram Finance Limited Kazipet Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Jagannadam Dhanamma W/o Jagannadam Gangadhar Resident of Banjarupalli, Incherla, Warangal by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

జిల్లా రిజిస్ట్రారు కార్యాలయం, వరంగల్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం ములుగు, జిల్లా ప్రజాపరిషత్ వరంగల్, మండల ప్రజాపరిషత్ ములుగు మరియు మండలం ములుగు, రెవెన్యూ గ్రామం ఇంచెర్ల, గ్రామ పంచాయతీ మరియు గ్రామము బంజరుపల్లిలో వార్డు నెం.1 లోని ఇ.నెం. 1-41/7/8 గల నెంబరుకు సంబంధించిన ఖాళీస్థలం విస్తీర్ణం: 217.77 చ.గ.లు లేక 182.09 చ.మీ.లు గల ఆస్తికి ఎలాంటి సర్వే నెంబరు లేదు. సదరు ఆస్తి యొక్క హద్దులు: ఉత్తరం: 12 ఫీట్ల వెడల్పు రోడ్డు, దక్షిణం: ఇతరుల భూమి, తూర్పు: వనం సూరిబాబు గారి ఇల్లు, పడమర: జగన్నాథం గణేష్ గారి ఇల్లు.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HANAMKONDA, Warangal. Cell: 9849365117

SRI KAKATIYA INSTITUTE OF PHARMACEUTICAL SCIENCES
(Approved by PCI, New Delhi, Affiliated to Kakatiya University)
Near Waddepally Filterbed, Unikicherla Road, Hanumakonda, (TS) – 506 370
Cell No. **9246895795, 9246895797** Email : skipswarangal@gmail.com

NOTIFICATION FOR B – CATEGORY ADMISSIONS INTO B.PHARMACY AND M.PHARMACY FOR THE ACADEMIC YEAR 2023-2024

Course	Branch	Total Intake	Category "B" Seats	EAMCET Code / PGECET Code
B.Pharmacy	B.Pharmacy	100	30	SKIH
M.Pharmacy	1. Pharmaceutics	15	04	SKIH1
	2. Pharmaceutical Analysis	15	04	SKIH1
	3. Industrial Pharmacy	15	04	SKIH1
	4. Regulatory Affairs	15	04	SKIH1

Applications are to be submitted on or before 06.10.2023. The admissions are made as per rules Govt. of Telangana & KU.

Sd./- **Secretary & Correspondent**